క్లుప్తంగా

ఈక్రాప్ నమోదు ప్రారంభం



మసీదుపురంలో పంట నమోదు చేస్తున్న దృశ్యం

మహానంది: రైతులు రబీలో సాగుచేసిన పంటల వివరాల నమోదు కార్యక్రమం ప్రారంభించామని వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి తెలిపారు. మసీదుపురం గ్రామంలో శుక్రవారం రబీ పంటల వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ సాగు చేసిన పంటల వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో సమర్పించి నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. పంటల వివరాల నమోదు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టం జరిగితే పరిహారం అందుతుందన్నారు. గిట్టుబాటు ధరకు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

అరటి తోటలో అటవీశాఖ అధికారుల పరిశీలన



ఎలుగుబంటి పాదముద్రలను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

మహానంది: మహానంది నుంచి గాజులపల్లి వెళ్లే మార్గంలో ఉన్న అరటి తోటలో శుక్రవారం ఎలుగుబంటి సంచరించడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ మహానంది డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమావతి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వారు మాట్లాడుతూ సమీప ప్రాంతంలోని ప్రజలు, యువకులు జాగ్రత్తగా ఉండాలి అన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

జూపాడుబంగ్లా: మండలంలోని 80 బన్నూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాలికల మదరసాకు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నాయకుడు ఎల్లారెడ్డి శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. దాతకు గ్రామానికి చెందిన ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎదురుపాడులో కార్తీక పూజలు

కొత్తపల్లి: మండలంలోని ఎదురుపాడు గ్రామంలోని రామాలయంలో కార్తీక పూజలు భక్తులు, గ్రామస్తులు శుక్రవారం నిర్వహించారు. ఆలయ పురోహితులు హరికృష్ణ రామాలయంలోని దేవతామూర్తులకు కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్తీక వనభోజనాలు చేశారు.

బాధ్యతల స్వీకరణ

నందికొట్కూరు: పట్టణం ఎస్‌ఐగా హుసేన్‌బాషా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్యాపిలి మండలం రాచర్ల ఎస్‌ఐగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానన్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష వద్దు

ఆత్మకూరు: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపొద్దని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేశారు. వారికి సేవలందిస్తున్న మెరిబా సంస్థను అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీధర్, మాణిక్యరావు, డాక్టర్ మస్తాన్‌వలి, ఎస్‌ఐ క్రిష్ణమూర్తి, మెరిబా సంస్థ అధ్యక్షుడు జుల్‌ఫికర్ ఖాన్ పాల్గొన్నారు.

పరీక్షలకు అనుమతించాలి

నందికొట్కూరు: 2017–20 డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహానంది కోరారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు వినోదు, రాజు, వేణు, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

తలుపు తట్టి .. పింఛన్లు చేతిలో పెట్టి



దుద్యాలలో వృద్ధుడికి పింఛన్ ఇస్తున్న వలంటీర్

సాక్షి నెట్‌వర్క్: నందికొట్కూర్, శ్రీశైలం నియోజకవర్గాల్లో తెల్లవారకముందే వలంటీర్లు పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్ల తలుపు తట్టి పింఛన్ సొమ్ము అందజేశారు. శుక్రవారం ఒకటవ తేదీ కావటంతో మొదటి రోజే ఎక్కువ శాతం పింఛన్ల పంపిణీని పూర్తి చేయగా మిగిలిన పింఛన్లను ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం



ఆత్మకూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న అతిథులు



శ్రీశైలంప్రాజెక్ట్ కాలనీలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



జూపాడుబంగ్లాలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, వైద్యసిబ్బంది

ఆత్మకూరు: ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని డీఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ మోహన్‌కుమార్, తహసీల్దార్ ఉమాదేవి, వైద్యాధికారి పవన్‌కుమార్, డాక్టర్ రాయుడు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో మెరిబా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయం నుంచి కొత్తబస్టాండ్ మీదుగా గౌడ్‌సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మెరిబా సంస్థ అధ్యక్షులు జుల్ఫికర్‌ఖాన్ పాల్గొన్నారు.

- ఆత్మకూరు పట్టణంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శ్రీశైలంప్రాజెక్ట్ కాలనీలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మెరిబా స్వచ్ఛంద సేవా సంస్థ, ఐసీటీసీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఏరియా ఆసుపత్రి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవ హారంగా ఏర్పడి ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు షేక్ మహమ్మద్‌సుహైల్, చాకలి యజ్ఞబ్రహ్మప్రసాద్, పాల జాన్సీరాణి, ఆళ్ల విజయ్‌భార్గవ్, సంగటి లీలా వినయ్‌రెడ్డి, భూమా మహేశ్వరరెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ కడియం బురుగన్న, హెడ్ నర్స్ మొగిలి విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహానంది: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంతిప్రియ కోరారు. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు భగవాన్ దాస్, శాంత ప్రియ, ఎంపీహెచ్ఓ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కొత్తపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వరకు వైద్యసిబ్బంది, ఆరోగ్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యులు దీపానాగవేణి, విజయేంద్రవర్మ, మహమ్మద్‌బేగ్, యునాని వైద్యులు జమాలుద్దీన్, సీహెచ్ఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జూపాడుబంగ్లా, పారుమంచాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో ఎయిడ్స్‌వ్యాధి నిర్మూలనపై డాక్టర్లు నాగేంద్ర, సభా, యశశ్విని, మౌనిక ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు.



తిమ్మాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, విద్యార్థులు

నందికొట్కూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు జాకి, ధనుంజయ పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్‌ను పూర్తిగా నివారించే చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునీత, ఎన్ఎస్ఎస్ అధికారి అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పొలంబడితో వ్యవసాయ మెలకువలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు పంటల సాగులో మెలకువలు నేర్పుతున్నట్లు ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.ఆంజనేయ తెలిపారు. శుక్రవారం నందికుంట ఆర్‌బీకే పరిధిలో పత్తి పొలాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ క్రిమి సంహారక మందులు విరివిగా వాడకూడదన్నారు. పత్తిలో ప్రస్తుతం రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుందని, నివారణకు వేపనూనె పిచికారీ చేయాలన్నారు. అలాగే రబీలో సాగు చేసిన పంటలు వివరాలు ఆర్‌బీకేలో సమర్పించి నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.మహేష్, ఎంపీఈఓలు ఉమామహేశ్వరి, పల్లవి, వ్యవసాయ సహాయకులు శివకృష్ణనాయక్, శేషు, వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

‘ఆడుదాం – ఆంధ్రా’ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కిషోర్,



మాట్లాడుతున్న శాప్ కో ఆర్డినేటర్ శ్రీనాథ్

నందికొట్కూరు: ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఆడుదాం– ఆంధ్రా ఆటల పోటీలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కిషోర్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 13వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో నంద్యాల, కర్నూలు జిల్లాల శాప్ జిల్లా కోర్డినేటర్లు శ్రీనాథ్, రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: ఆడుదాం – ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాప్ కోఆర్డినేటర్ శ్రీనాథ్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శోభారాణి అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన మహిళలు, పురుషులు క్రీడల్లో పాల్గొనేందుకు ఈనెల 13వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కిషోర్, ఎంఈఓ పైజున్నిసా, శాప్ కోఆర్డినేటర్లు స్వామిదాసు, రవి తదితరులు పాల్గొన్నారు.

రైతులను దొంగలతో పోల్చడం తగదు

కొత్తపల్లి: రైతులను నీటి దొంగలని వ్యాఖ్యానించడం రైతుసంఘం నాయకులకు తగదని సింగరాజుపల్లె గ్రామ రైతులు తిక్కారెడ్డి, రామృష్టారెడ్డి, నాగలక్ష్మిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారుల అనుమతితో గంగిరేగువాగు చెరువు నుంచి ఆయిల్ ఇంజిన్ల ద్వారా ఎండిపోతున్న పంటలకు నీరు పెట్టుకున్నామని, ఇది పెద్ద నేరమైనట్లు రైతుసంఘం నాయకులు నీటిదొంగలనడం సమంజసం కాదన్నారు. అధికారులు స్పందించి పంటలకు నీళ్లిచ్చి కాపాడాలని కోరారు.

కాంట్రాక్టర్‌పై దాడి

నందికొట్కూరు: కాంట్రాక్టర్ వెంకటేశ్వరరెడ్డిపై దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ హుసేన్‌బాషా తెలిపిన వివరాలు.. గత నెల 29న రాత్రి 8 గంటల సమయంలో బజారు నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. సాయిరాం డిగ్రీ కళాశాల రోడ్డులో బైక్‌పై వెళ్తుండగా తాగిన మైకంలో ఇర్ఫాన్, వీపనగండ్ల అజయ్ రాళ్లతో దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కొత్తపల్లి: మండలంలోని గువ్వలకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీటీసీ సభ్యురాలు సోమల స్రవంతి కోరారు. గురువారం స్థానిక సచివాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గువ్వలకుంట్ల గ్రామం నుంచి మండల కేంద్రానికి, ఆత్మకూరు పట్టణానికి వెళ్లి చదువుకునే విద్యార్థులు చాలా మంది ఉన్నారన్నారు. ఉదయం పాఠశాలలు, కళాశాల సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఆటోలలో ఇబ్బందులు పడుతూ పోవాల్సి వస్తుందన్నారు. మండల అధికారులకు సర్వసభ్య సమావేశాలలో మొరపెట్టుకున్నా, ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యార్థుల సమస్యలు దృష్టిలో ఉంచుకుని గువ్వలకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

పంటకోత ప్రయోగాలతో దిగుబడి నిర్ధారణ

మహానంది: పంటకోత ప్రయోగాలు చేయడం ద్వారా దిగుబడి నిర్ధారణ చేయవచ్చని కేంద్ర గణాంక సర్వే అధికారి సాంబశివుడు తెలిపారు. గాజులపల్లెలో శుక్రవారం పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో పంట కోత ప్రయోగం చేపట్టి ఫలితాలను రాబట్టారు. పాములేటి పొలంలో ఐదు... ఐదు మీటర్ల మేర పంటను నూర్పిడి చేసి దిగుబడి తూకం వేయగా 16.820కిలో గ్రాములు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఏఏ పల్లవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మహానంది: మహానంది నుంచి బుక్కాపురం వెళ్లే మార్గంలో అల్లినగరం వద్ద బొప్పాయి తోట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తిమ్మాపురం గ్రామానికి చెందిన దూదేకుల దస్తగిరి గాయపడ్డాడు. ఎదురుగా వస్తున్న ఓ వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి కింద పడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన దస్తగిరిని స్థానికులు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

కొత్తపల్లి: జగనన్న కాలనీలలో లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శుక్రవారం జగనన్న లేఅవుట్లను ఇన్‌చార్జ్ హౌసింగ్ ఏఈ పాండునాయక్‌తో కలిసి పరిశీలించారు. వారివెంట సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- నందికొట్కూర్ ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

మిడుతూరు: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ల్యాబ్, రోగుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంత షెడ్‌ను ప్రారంభించారు. ఆస్పత్రిలో వైద్యుల సేవలు బాగున్నాయన్నారు. మరింత మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని డాక్టర్లకు సూచించారు. ఆత్యాధునిక పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం గది, గైనకాలజిస్టు పోస్టు కావాలని డీడీఓ డాక్టర్ తిరుపతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గుండెనొప్పికి రూ.30 వేలు, రూ.40 వేలు విలువ చేసే ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, హృద్రోగ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక బెడ్, తదితర ఏర్పాట్లు చేసినట్లు డాక్టర్ తిరుపతి ఎమ్మెల్యేకు వివరించారు. క్యాజువాలిటీలో ఉన్న రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించి .. ఉన్న నిధుల వెచ్చించడంపై తీర్మానం చేశారు. అనంతరం వృద్ధులకు పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వంగాల సిద్ధారెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శామలమ్మ, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి, ఎస్‌ఐ జగన్‌మోహన్, డాక్టర్లు భరత్ కుమార్, మధునాయక్, శారద, వంశీకృష్ణ, వీణా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి పరామర్శ

మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ముజీబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ గ్రామానికి చేరుకొని పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సల్కోటి గోవర్ధన్ రెడ్డి, కమతం వీరారెడ్డి, నాగన్న, ఇనాయతుల్లా, సీతారాముడు, ఇసాక్ తదితరులు ఉన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు

వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబరు సయ్యద్ సులేమాన్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్ టీడీపీ నాయకులను హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కనపడటం లేదా అని ప్రశ్నించారు. వెలుగోడు మండలంలోనే సుమారు రూ.10 కోట్లతో ప్రభుత్వ వైద్యశాలలు నిర్మించినట్లు చెప్పారు. మైనార్టీ టీడీపీ నాయకుడు శిరివెళ్ల రజాక్ టీడీపీ ప్రభుత్వంలో వెలుగోడుకు ఏమి చేశారో చెప్పాలన్నారు. ‘రజాక్ నీవు వెలుగోడు వాసివా, కర్నూలు వాసివో చెప్పు. ఆత్మకూరు హుసేన్‌సాహెబ్‌ను అతికిరాతకంగా హతమార్చిన కుటుంబం ఎవరిదో నీకు తెలియదా. బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చిన్నాన్న కుమారుడు బుడ్డా శ్రీకాంతరెడ్డి అయ్యలూరు మెట్టలో ముస్లిం ప్రార్థనా మందిరంపై దాడి చేసి తగలబెట్టలేద? ఆత్మకూరులో కుల మతాల ఘర్షణలకు కారణం ఎవరన్నది మీ కంటికి కానరాదా’ అని ప్రశ్నించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మెరిమేర సుధాకర్‌రెడ్డి, ఖాదర్‌వలి, వైస్ ఎంపీపీ చికెన్ బాబు, ఆర్టీసీ సయ్యద్ పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



నోటీస్ బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు: గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో సాకారమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, జేసీఎస్ అధ్యక్షులు సుల్తాన్, అబ్దుల్, అహ్మద్‌రసూల్ అన్నారు. పట్టణంలోని రహమత్‌నగర్ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని, నవరత్న పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు చేకూరిందని వారు తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్న జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందని వారు ప్రజలకు వివరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయచౌదరి, కలిముల్లా, పార్వతి, మగ్బుల్, మునీర్‌బాషా, బైరాపురం షేక్‌మహబూబ్‌బాషా, జయకృష్ణ, వరాల మాలిక్ పాల్గొన్నారు.

– మండలంలోని కురుకుంద గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మోహన్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, సర్పంచ్ మహబూబ్ బీ, ఎంపీటీసీ అబ్దుల్‌కలాం, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బాలస్వామి కలిసి వైఎస్సార్‌సీపీ జెండా, బ్రోచర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్, పుల్లారెడ్డి, కోట్ల నాగేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, శేషిరెడ్డి, నాగరాజు, మౌలాలి, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, మాబాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యం

నందికొట్కూరు: జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 12వ సచివాలయం పరిధిలో 10, 26వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గత చంద్రబాబు ప్రభుత్వానికి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తేడాను వివరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వం అందించిన లబ్ధి వివరాల బోర్డును సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి జగనన్న పాలనలో జరిగిందన్నారు. రాష్ట్రానికి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, అందుకే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు మందడి వాణి, రూపాదేవి, చాంద్‌బాషా, హమీద్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, నాయకులు రవీంద్రారెడ్డి, వీఆర్ శ్రీను, కోకిల రమణారెడ్డి, జబ్బార్, ఆర్ట్‌శ్రీను, పి.రమేష్, కురవ శ్రీను, ఉపేంద్రారెడ్డి, చింత శ్రీను, శాలు, రాజు పాల్గొన్నారు.

- మహానంది: జగనన్న పాలన స్వర్ణయుగమని, రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరిచిన ఘనత ఆయనకే దక్కిందని బండిఆత్మకూరు ఎంపీపీ చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శింగవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి, పల్లెకు పోదాం కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా గ్రామానికి చేకూరిన లబ్ధిని తెలిపే సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మరోసారి సీఎంగా జగన్‌ను గెలిపించుకుందామని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామయ్య, జేసీఎస్ మండల అధ్యక్షుడు పుల్లారెడ్డి, ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, పార్టీ నాయకులు లింగాల బూర్గయ్య, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.
- మిడుతూరు: మండలపరిధిలోని కడుమూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జీవరత్నం, సహకార సొసైటీ అధ్యక్షులు నాగతులసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, ఎంపీటీసీ నాగమణి, రోళ్లపాడు సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ మౌలా, జేసీసీ కన్వీనర్ రవికుమార్ పాల్గొన్నారు.
- పాములపాడు: మండలంలోని వాడాల, వేంపెంట గ్రామాల్లో ఏపీకి జగనే ఎందుకు కావాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి పార్టీ జెండాలు ఆవిష్కరించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి మరోసారి జగన్ మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలుపించుకుందామని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వాడాల సరస్వతమ్మ, వేంపెంట నాగలక్ష్మమ్మ, చెలిమిల్ల సురేష్, తుమ్మలూరు సర్పంచు వరప్రసాద్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, సొసైటీ చైర్మన్లు చౌడయ్య, గడ్డం క్రిష్టారెడ్డి, డైరెక్టర్ గోపాల్, మాజీ చైర్మన్లు రమణారెడ్డి, శివపుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు స్వామిరెడ్డి, చలమారెడ్డి, సుబ్బారెడ్డి, ఏసురత్నం, ఉశేన్, చరణ్, కమలాకర్, ఓబన్నగౌడు, మున్నా, మాజీ సర్పంచు బాలునాయక్ పాల్గొన్నారు.



వేంపెంటలో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వెలుగోడు: మండల పరిధిలోని రేగడగూడూరు గ్రామ సచివాలయం-2 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ తిరుపంరెడ్డి పాల్గొని గ్రామానికి చేకూరిన ప్రజలకు లబ్ధిని వివరించారు. వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు కుశాయిస్వామిరెడ్డి, నాగలక్ష్మిరెడ్డి, నందిరెడ్డిగారి రామిరెడ్డి పాల్గొన్నారు.